CELEBRATING 11th YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 | సంచిక : 57 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | సోమవారం 3 నవంబర్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## హైదరాబాద్ విజయవాడ హైవేపై మళ్ళీ ట్రాఫిక్ జామ్..

### ఐదు కిలోమీటర్లు ఎక్కడి వాహనాలు అక్కడే..



హైదరాబాద్ పెన్ పవర్:నల్గొండ జిల్లా చిట్యాల దగ్గర NH 65 హైదరాబాద్ విజయవాడ రూట్లో మళ్ళీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదివారం ( నవంబర్ 2 ) చిట్యాల నుంచి పెదకాపర్తి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి. సాయంత్రం కురిసిన వర్షానికి రైల్వే బ్రిడ్జి కిందికి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. వాహనాలు ముందుకు కదలక వాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ రూట్లో తరచూ ట్రాఫిక్ అవుతుండటంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు వాహనదారులు.వరద నీరు నిలవడంతో బ్రిడ్జి కింది నుంచి బయటికి రావడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో

వివరాలు 2లో..

## రసాయన పరిశ్రమలో అగ్నిప్రమాదం.. భారీగా ఎగసిపడుతున్న మంటలు


హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లోని పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఆదివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రూప రసాయన పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్నాయి. ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 7 ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గత ఆరు నెలలుగా పరిశ్రమ మూతపడి ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలిని ఎస్పీ పరితోష్ పంకాజ్ పరిశీలించారు. హైడ్రా సిబ్బంది కూడా ప్రమాద

వివరాలు 2లో..




# పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?

- మేం కట్టాం, మీరు కూలుస్తున్నారు: రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్
- నన్ను దాటి బుల్డోజర్ వెళ్లాలన్న రాహుల్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరు? అంటూ నిలదీత
- 500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది, బాధితులకు న్యాయం చేస్తుందని హామీ



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో తనను దాటి బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న కూల్చివేతలపై కేటీఆర్ ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. "ధనికులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం" అనే నినాదంతో ఈ ప్రజెంటేషన్ సాగింది. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన పలువురు బాధితులు కూడా ఈ సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజధానిలో అరాచకం సృష్టిస్తోందని, దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ధనికులను వదిలేసి, పేదలపైనే ప్రతాపం చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. చెరువులను కబ్జా చేసి ఓ రెవెన్యూ మంత్రి ఇల్లు కట్టుకున్నారని, హిమాయత్ సాగర్ సమీపంలో మరో మంత్రి వివేక్ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కట్టుకున్నా హైడ్రా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. "పేదలు కోర్టుకు వెళ్లే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేస్తున్నారు. కానీ, సీఎం సోదరుడికి మాత్రం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం కల్పించారు. ఇదేనా మీ న్యాయం?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలో ఇల్లు కట్టినా నోటీసులు ఇచ్చే ధైర్యం కూడా హైడ్రాకు లేదని ఆయన ఎద్దేవా చేశారు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు జరిగాయని కేటీఆర్ గుర్తుచేశారు. "హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాం. వైట్‌హౌస్‌తో పోటీపడేలా సచివాలయం నిర్మించాం. దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశాం. కానీ, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది కేవలం కూల్చివేతలే" అని ఆయన దుయ్యబట్టారు. కూల్చివేతల సందర్భంగా ఒక గర్భిణిని తోసేశారని, మూడు సంవత్సరాల చిన్నారి ఆకలితో అలమటించిందని చెబుతూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు.ఇంకో 500 రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక బాధితులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



## హైడ్రా చొరవ.. విహార కేంద్రంగా మారిన కూకట్‌పల్లి నల్లచెరువు

- కూకట్‌పల్లి నల్లచెరువుకు హైడ్రా ఆధ్వర్యంలో కొత్త అందాలు
- ఆరు నెలల్లో 16 ఎకరాల నుంచి 30 ఎకరాలకు విస్తరణ
- చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఏవీ రంగనాథ్
- వాకింగ్ ట్రాక్, సీసీ కెమెరాలు, ప్లే ఏరియాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- స్థానికులకు ఆహ్లాదం పంచుతున్న చెరువు.. వారాంతాల్లో సందర్శకుల రద్దీ
- బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక వేదిక, నిమజ్జనం కుంట ఏర్పాటు

వివరాలు 2లో..

## కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం



హైదరాబాద్ పెన్ పవర్: కుల గణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళుతున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా

వివరాలు 2లో..

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

### సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్



- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- భారత నావికాదళానికి చెందిన CMS-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో

వివరాలు 2లో..

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ...

- బీహార్‌లోని బెగుసరాయ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ
- మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా
- స్వయంగా నీటిలోకి దిగి మత్స్యకారులతో కలిసి వల లాగిన వైనం
- మత్స్యకారుల కఠోర శ్రమ, అభిరుచి స్ఫూర్తిదాయకమన్న రాహుల్
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యకారులు కీలక భాగమని వెల్లడి
- వారి హక్కుల కోసం ప్రతి అడుగులోనూ అండగా ఉంటానని హామీ

వివరాలు 2లో..




## పోలింగ్ రోజు అందరు బయటికొచ్చి ఓటెయ్యాలి.. నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

హైదరాబాద్ పెన్ పవర్:ఆదివారం ( నవంబర్ 2 ) టోలిచౌకిలో పర్య టించారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన మంత్రి వివేక్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై చేశారు. చాలా మంది అపార్ట్మెంట్ వాసులు పోలింగ్ రోజు కూడా ఇళ్లలో నుంచి బయటికి రారని.. పోలింగ్ రోజు అందరు బయటికి వచ్చి కాంగ్రెస్ కు ఓటు వెయ్యాలని.. నవీన్ యాదవ్ ను భారీ

వివరాలు 2లో..



## రాజస్థాన్ లో ఘోర రోడ్డు ప్రమాదం... 18 మంది దుర్మరణం



- రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

హైదరాబాద్ పెన్ పవర్:రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది.

వివరాలు 2లో..

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ డుమ్మా...

### రాజకీయ నాటకం అంటూ ఫైర్



- డీఎంకే అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విజయ్
- ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపణ
- బీహార్ తరహాలో మైనారిటీ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్న విజయ్
- అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే డీఎంకే నాటకమని విమర్శ
- కేరళలా అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్న
- ఓటర్ల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపడతామని ప్రకటన

వివరాలు 2లో..

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- తమిళనాడులో తీవ్రమవుతున్న రాజకీయ వివాదం
- కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌పై ఉదయనిధి ఫైర్
- 41 మంది మృతికి విజయే ప్రధాన బాధ్యుడంటూ పరోక్ష ఆరోపణలు
- ఈ ఘటనపై ఇప్పటికే కొనసాగుతున్న సీబీఐ విచారణ
- విజయ్‌ను నియంత్రించేందుకే బీజేపీ కుట్ర అని డీఎంకే విమర్శ
- డీఎంకే, టీవీకే మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు

హైదరాబాద్ పెన్ పవర్: తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే)

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# కవిత వెనుక రేవంత్ రెడ్డి ఉన్నాడా?

తెలంగాణ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి కేటీఆర్ వ్యక్తిగత వ్యవహారాలను ప్రస్తావిస్తూ ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**కేటీఆర్ సోదరి కవితపై రేవంత్ సానుభూతి**

రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో కవిత కుటుంబ ఆస్తి వివాదాల కారణంగా ఆమె తన ఇంటి నుంచి వెలివేయబడ్డారని ఆరోపించారు. ఈ ఘటనతో కవిత కన్నీరు పెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. "తన సొంత చెల్లిని కాపాడలేని వ్యక్తి, ప్రజల సమస్యల కోసం ఏం చేస్తాడు? కవిత వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలకు స్పందించు ముందు, కేటీఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడటానికి న్యాయం ఉందా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**బీఆర్ఎస్-బీజేపీ 'రహస్య ఒప్పందం'పై మరోసారి గుస్సా**

ఇదే సందర్భంలో రేవంత్ రెడ్డి మరోసారి బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న 'రహస్య ఒప్పందం'ను ప్రస్తావించారు. కవితకు ఆమెకు దక్కాల్సిన ఆస్తి వాటా ఇవ్వకుండా కుట్ర పన్నారని, ఈ రెండు పార్టీలు పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

**కవిత పరోక్ష విమర్శలు: కుటుంబ కలహాలు బహిరంగం?**

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ఇటీవల కవిత కూడా తన సోదరుడు కేటీఆర్‌పై పరోక్షంగా విమర్శలు చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "తన బావ ఫోన్‌ను ఎవరు ట్యాప్ చేస్తారు?" అని ఆమె చేసిన వ్యాఖ్యలు కుటుంబంలో నెలకొన్న అంతర్గత ఉద్రిక్తతలను బయటపెట్టాయని భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు కుటుంబంలో నెలకొన్న సమస్యలను.. విభేదాలను స్పష్టం చేస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**కాంగ్రెస్‌కు మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి**

జూబ్లీహిల్స్ ప్రజలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తమ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తమ పాలనలో అభివృద్ధి , పారదర్శకతకు పెద్ద పీట వేస్తామని, ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కేటీఆర్-కవిత మధ్య ఉన్న సంబంధాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శిబిరంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- మొదటి పేజి తరువాయి

అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

# హైడ్రా చొరవ.. విహార కేంద్రంగా మారిన కూకట్‌పల్లి నల్లచెరువు

ఒకప్పుడు ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాలతో మురికికూపంగా ఉన్న కూకట్‌పల్లి నల్లచెరువు ఇప్పుడు సరికొత్తగా జలకళను సంతరించుకుంది. హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనులతో ఈ చెరువు కూకట్‌పల్లికే మణిహారంలా మారింది. కేవలం ఆరు నెలల వ్యవధిలో చెరువు రూపురేఖలు పూర్తిగా మారిపోయి, స్థానికులకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారింది. ఆదివారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నల్లచెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. చెరువు చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌కు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భద్రతను పటిష్టం చేసేందుకు సీసీటీవీ కెమెరాలు, పిల్లలు ఆడుకునేందుకు రెండు ప్లే ఏరియాలు, పెద్దలు సేద తీరేందుకు విశ్రాంతి మందిరాలు, బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు పరిసరాల్లో ఔషధ మొక్కలు నాటి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈ పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఆక్రమణలతో 16 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును హైడ్రా అధికారులు రెవెన్యూ రికార్డుల ఆధారంగా 30 ఎకరాల వరకు విస్తరించారు. చెరువు పరిధిలోని 16 వ్యాపార షెడ్లను తొలగించారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడిక, చెత్తను పూర్తిగా తొలగించడంతో చెరువు లోతు 4 మీటర్ల మేర పెరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండుకుండలా మారింది. మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హైడ్రా కృషితో చెరువు రూపురేఖలు మారిపోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారాంతాల్లో ఈ ప్రాంతం పిక్నిక్ స్పాట్‌గా మారుతోంది. ఉదయం, సాయంత్రం వందలాది మంది ఇక్కడికి వచ్చి సేద తీరుతున్నారు. చెరువు పక్కనే బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక వేదికను, నిమజ్జనం కోసం ఒక చిన్న కుంటను కూడా ఏర్పాటు చేస్తుండటం విశేషం.

## కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు.

ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించాలి

మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## హైదరాబాద్ విజయవాడ హైవేపై మళ్ళీ ట్రాఫిక్ జామ్..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ టూ విజయవాడ హైవే 65 పై రెండు వైపులా కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో సొంత వాహనాల్లో, బస్సుల్లో ప్రయాణం చేస్తున్న చిన్నారులు, వృద్ధులు నరకం చూస్తున్నారు. హైవే-65 తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కీలకమైనది. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు181.50 కిలోమీటర్లు ఉంది. దేశంలోనే అత్యంత వాహనాల రద్దీ కలిగిన హైవే కావడం గమనార్హం. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వచ్చిన చేరిన వరద నీరు తొలగించేందుకు అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. శనివారం పోలీసులు బ్రిడ్జి వద్దకు చేరుకుని బ్రిడ్జి కింద ఉన్నా వర్షపు నీటిని మోటార్ల సహాయంతో తరలించారు. అయినా నీరు వస్తుండడంతో బ్రిడ్జి కింద వరద నీటిలో వాహనాలు వెళ్తున్నాయి.

## రసాయన పరిశ్రమలో అగ్నిప్రమాదం.. భారీగా ఎగసిపడుతున్న మంటలు

- మొదటి పేజి తరువాయిః

స్థలికి చేరుకున్నారు. పరిశ్రమ చుట్టుపక్కల దట్టమైన పొగలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పటాన్‌చెరు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## పోలింగ్ రోజు అందరు బయటికొచ్చి ఓటెయ్యాలి.. నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- మొదటి పేజి తరువాయి

మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

టోలిచౌకిలోని ఆనంద్ విహార్ అపార్ట్మెంట్స్ దగ్గర యూటర్న్ సమస్య ఉందని.. ఈ అంశాన్ని జాయింట్ కమిషనర్ కు వివరిస్తానని.. రెండు, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కారం చేస్తానని... నేను ఇక్కడ ఇంచార్జ్ గా ఉన్నప్పటినుంచి దాదాపు 200 కోట్లతో పనులు చేయించామని అన్నారు మంత్రి వివేక్. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లు అధికారంలో ఉంటుందని.. సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. మాట ఇస్తే మాటను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు మంత్రి వివేక్.

ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు ఇంచార్జ్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ఫాయీమ్ కురేషి, స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## రాజస్థాన్ లో ఘోర రోడ్డు ప్రమాదం... 18 మంది దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు

నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...
## సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం %జమీా%-03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ %ూఎవీ3-వీ%5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన %ూఎవీ3-వీ%5 రాకెట్, %జమీా%-03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. %+ూాు-7=%గా కూడా పిలిచే ఈ %జమీా%-03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను,

సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు.

సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- మొదటి పేజి తరువాయి

అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే

బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ డుమ్మా...

తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ూ×=%)పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా "రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెను ముప్పు" అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. "ఈసీ నిర్ణయాన్ని నిజంగా వ్యతిరేకిస్తే, కేరళ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లుగా డీఎంకే ప్రభుత్వం ఎందుకు చేయలేదు? ఈ సమావేశం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆడుతున్న ఓ మోసపూరిత రాజకీయ నాటకం" అని ఆయన అభివర్ణించారు.

పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు-చిరునామా ధృవీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీలకులను భాగస్వాములను చేయాలని ఈసీని కోరారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన విజయ్, నిజమైన ఓటర్లను తొలగించకుండా చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ప్రత్యేక శిబిరాలను పర్యవేక్షిస్తామని ప్రకటించారు. "ప్రజాస్వామ్యం, హక్కులు, న్యాయం కోసం టీవీకే ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది" అని ఆయన పునరుద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని తమిళనాడులోని పలు ఇతర రాజకీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో విజయ్ విమర్శలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ...

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, "ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి" అని పేర్కొన్నారు.

"ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# కాశీబుగ్గ ఘటన ఒక దురదృష్టం



★ వైసిపి దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది
★ నీచ శవ రాజకీయాలు వైసిపి మానుకోవాలి
★ కాశీ బుగ్గ తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చిన ప్రభుత్వం - పల్లా

గాజువాక : గాజువాక పెన్ పవర్, నవంబర్ 02

ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో సుమారు 9 మంది మరణించడం దురదృష్టమని పత్రికా సమావేశంలో పల్లా వ్యాఖ్యానించారు.

కాశీబుగ్గ దుర్ఘటనపై వైసిపి దుష్ప్రచారం చేయడం వారి నీచ, శవ రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. సంఘటన జరిగిన మరుక్షణమే ప్రభుత్వ అప్రమత్తమై స్థానికంగా ఉన్న నాయకులు,ఎమ్మెల్యేలు మంత్రులు, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి క్షతగాత్రులకు తక్షణమే సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. సమాచారం అందుకున్న మరుక్షణమే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు తాను కూడా సంఘటన స్థలం చేరుకునే క్షతగాత్రులు పరామర్శించి మృతుల కుటుంబాలకు ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ప్రమాదానికి కారణమైన ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో లేదని ఇది పూర్తి గా ఒక ప్రైవేట్ వ్యక్తి ఆధీనంలో నిర్మాణం జరిగిందన్నారు.ఇటువంటి ప్రమాదాలపై వైసీపీ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. ఇటువంటి ప్రమాదాలు జరిగిన సమయంలో తప్పుడు ప్రచారాలు చేయకుండా సహాయ సహకారాలు అందిస్తే ప్రజలు మెచ్చుకుంటారని వైసీపీ పార్టీ నేతలకు హేతువు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీను, బోండా జగన్, రౌతు శ్రీను, కేబుల్ మూర్తి, ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, మాజీ కార్పొరేటర్ రఫీ, వివిధ వార్డుల అధ్యక్ష కార్యదర్శులు గోమాడవాసు, సింగూరి అనంత్, నల్లూరు సూర్యనారాయణ,,రట్టి వాసు,కొండబాబు, నాయకులు నమ్మి సింహాద్రి, గాంధీ,అంగ కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టి విశాఖ జిల్లా అధ్యక్షుడు కె కె రాజు ని మర్యాద పూర్వకముగా కలసిన 87వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డ గోవింద్.






**కూర్మన్నపాలెం : పెన్ పవర్, నవంబర్ 02**
జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బొడ్డ గోవింద్ 87 వార్డు అధ్యక్షుడుగా నూతనంగా నియమితులైన సందర్భంగా 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, వార్డు అధ్యక్షుడు ఆధ్వర్యంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టి విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు
కె కె రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతల తెలియజేశారు. గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులు కు త్వరలోనే కొంతమందికి మరిన్ని పదవులు రానున్నాయని అలాగే వార్డు లో పార్టీని బోలోపేతను చేసి రానున్న కార్పొరేషన్ ఎలక్షన్లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలని వారు అన్నారు అలాగే వార్డు అధ్యక్షులే కాక మరి కొంతమందికి మరిన్ని పదవులు వస్తాయి కాబట్టి వారు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని అని అన్నారు .కె కె రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మకానికి మారుపేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో నిలిచిన వ్యక్తులను మర్చిపోకుండా గుర్తించి వారికి ఉన్న స్థానంలో నిలబడతారని మరిన్ని పదవులు ఇచ్చే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ని ఆయన్ని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్ , బొడ్డ సన్యాసిరావు కణితి గ్రామ దేవత కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, బొడ్డ వెంకటసూరి, ప్రగడ శంకరరావు,గున్న రామారావు, కొన్న నారాయణ, పూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి మహోత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అన్న సమారాధనలో భక్తులకు అన్నప్రసాదం వడ్డన -అప్పారావుకి నివాళులర్పణ





**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 02** :శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాల భాగంగా కోడి పంద్యాల వీధిలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో దక్షిణ నియోజకవ ర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ చైతన్య భారతి మరిడిమాంబ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముందుగా అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ, అమ్మవారి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధల తో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందన లు తెలియజేస్తున్నాను. ఇలాంటి ఉత్సవాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయి, అని అ న్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నేత వేణు, వార్డు జనసేన అధ్యక్షురాలు యజ్ఞ శ్రీ ,కూటమి నాయకులు పొడుగు కుమార్, జోగురాజు తదితరులు పాల్గొన్నారు.తరువాత ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 39 వ వార్డు మత్స్యకారుల కమ్యూనిటీ హాల్లో నిర్వహిం చిన కీర్తిశేషులు కదిరి అప్పారావు స్మారక కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్పారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామ పెద్దగా, రాజకీయ ప్రముఖుడిగా అప్పారావు గారు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు, మత్స్యకార సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ వారి ఆవరణలో అన్నసామరదన మరియు భారత నాట్యం పోటీలు

జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా జడ్జ్.





**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 2:** ఆదివారం రోజున పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు వాస్తవ్యులు బొర్రా. శంకర్ బాబు వారి ఆర్థిక సహాయంతో ఈరోజు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు. కోటి బాబు ఆలయ కమిటీ సభ్యులు చల్ల.రామకృష్ణ, బోనంగి.వెంకటరమణ గబలంగి.శంకర్రావు లకే.రత్న బాయ్ కిల్లు.చంద్రమోహన్ కుమార్ పలాసి.రమణమ్మ ఆలయ కమిటీ గుమస్తాలు, గూడెపు. సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ అమ్మవారి సేవకులు గిడ్డి. లక్ష్మమ్మ, మోదస్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి

రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 2:** శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గలో దైవ సన్నిధిలో తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ధైర్యం చెప్పవలసింది పోయి దానిని వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేయడం దురదృష్టకారమని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కార్తీకమాసం కావడంతో భక్తులందరు దైవ దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళటం వల్ల తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి లోనాయమని ప్రభుత్వం వెంటనే స్పందించి భాధిత కుటుంబాలను పరామర్శించడం ఓదార్షడం కుటుంబాలను ఆదుకొనే కార్యక్రమం చేస్తుంటే పచ్చకామార్లు ఉన్నవాడికి లోకమంత పచ్చగా కనిపించినట్టు ఏ సందర్భంలో అయినా లేక ఏ పరిస్థితిలో అయినా ఎవ్వరు మరణించిన ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప మరి ఏ పని వైసీపీ పార్టీకి లేదని వైసీపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి ధైర్యం ఇవ్వాలి తప్ప శవరాజకీయాలు మానుకోవాలని అన్నారు ఇప్పటికే రాష్ట్ర కేంద్ర మంత్రులు నారా లోకేష్, కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రభుత్వం బాధిత కుటుంబలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర కూటమి ప్రభుత్వనికి సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉండాలి తప్పితే శవరాజకీయాలు నుండి వైసీపీ పార్టీ నాయకులు బయిటికి రావాలని వైసీపీ పార్టీకి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హితావు పలికారు ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మాజీ సర్పంచ్ వంతల పూర్ణ,టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నయిక రమేష్ టీడీపీ యువ నాయకులు చట్టు అప్పలరాజు,సోనారి కామేష్,బుక్క రాజేంద్ర,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ అంటే ప్రజా హక్కులపై దాడి వాసుపల్లి గణేష్‌కుమార్

ఉద్యమంతోనే అడ్డుకుంటాం!





**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 02** :రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ఉద్యమాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 29వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వ ర్యంలో జగదాంబ జంక్షన్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ము ఖ్య అతిథిగా హాజరై ప్రజలతో కలిసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లా డుతూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే నేటి యువత భవిష్యత్తు చీకటిలో మునిగిపో తుంది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి గారు 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చి, రూ 8,700 కోట్ల వ్యయం తో నిర్మాణాలు ప్రారంభించారు. అయితే, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో ఆ కళాశాలలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడానికి ప్రయత్నించడం దారుణం అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల అవగాహనతోనే ఈ ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయగలమని ఆయన స్పష్టం చేశారు. జగనన్న ప్రజల కోసం ప్రారంభించిన పథకాల ను, ప్రజా మేలుకు చేసిన ప్రాజెక్టులను నిలిపివే సి కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక విధానాలతో భవిష్యత్తు తరాలపై బారం మోపుతోంది" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, వార్డు స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
స్టేట్ యూత్ సెక్రటరీ కనకల ఈశ్వర్, జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, సౌత్ యూత్ ప్రెసిడెంట్ బెవర మహేష్, జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీ నీలాపు లక్ష్మి, ఆరుగుల రాజు, తమ్మినేని శ్రీను, గుమ్మడి చంద్రమౌళి, పడాల సూర్య, కోట ఆనంద ప్రసాద్, కంటుముచ్చు సాగర్, చేడిపల్లి శివ, చాపల నూకరాజు (బుడ్డి) తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కార్యాలయం వద్ద మహిళా క్రికెట్ జోష్





టిడిపి ఆధ్వర్యంలో ఐసీసీ మహిళల ప్రపంచకప్ మ్యాచ్ వీక్షణ కార్యక్రమం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 2 :** పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఐసీసీ మహిళల ప్రపంచకప్ మ్యాచ్‌ను అందరూ వీక్షించేలా బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలను ఎల్లప్పుడూ ప్రోత్సహించే పార్టీగా పేరుగాంచిన తెలుగుదేశం, మహిళా క్రీడాకారిణుల ప్రతిభను గుర్తించి ప్రజలందరితో కలిసి ఈ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, యువతీ యువకులు పాల్గొని ఉత్సాహంగా మ్యాచ్‌ను వీక్షించారు. భారత జట్టుకు మద్దతుగా జైకారాలు గుప్పించారు. బిగ్ స్క్రీన్ ముందు భారత జట్టు ప్రతి బౌండరీకి హర్షధ్వానాలు మార్మోగాయి.
ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు. క్రీడల్లో కూడా వారు ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గౌరవాన్ని తెస్తున్నారు. మన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మహిళా శక్తిని ప్రోత్సహించడంలో ముందుంటుందని తెలిపారు. స్థానిక మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళా క్రీడాకారిణులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రజల్లో మహిళా క్రీడా చైతన్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం సఫలమయ్యేలా పార్టీ కార్యకర్తలు కృషి చేశారు. చివరగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ, జాతీయ జెండాలు ఊపుతూ ఉత్సాహంగా ఈ వేడుకను ముగించారు.

# వై.సీ.పీ 'శవ రాజకీయాలకు' మారుపేరు అయింది

- వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్
- కాశీబుగ్గ ఘటనపై స్పందించిన ఛైర్మన్
- ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం వైసీపీ నేతల అలవాటు



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, నవంబర్ 02 :**కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాట దుర్ఘటనపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను వీ.ఎం.ఆర్.డీ.ఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తీవ్రంగా ఖండిం చారు. ఈ సంఘటనను రాజకీయ ప్రయోజనా లకు వాడుకోవడం దారుణమని వ్యాఖ్యానిం చారు.వైసీపీ ఇప్పుడు శవ రాజకీయాలకు చిరు నామా అయింది. ప్రాణనష్టం జరిగిన ప్రతీ సారి మృతదేహాలను పట్టుకుని రాజకీయాలు చేయ డం వీరి సహజ స్వభావంగా మారింది అని ఆయన అన్నారు.ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లా డుతూ,కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ఘటన చాలా దురదృష్టకరం, కానీ ఆ దేవాలయం పూర్తి గా ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తుందని గుర్తుచేశారు.కేవలం నాలుగు నెలల క్రితమే ప్రారంభించిన ఆ ఆలయంలో జరిగిన ప్రమాదా నికి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నా రు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు సంఘటన స్థలా నికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం నుంచే సంఘటనపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేసినట్లు వివరించారు.
కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, అనిత, అచ్చెన్నా యుడు, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు కూడా సంఘటన స్థలానికి వెళ్లి బాధితులకు అండగా నిలిచారని చెప్పారు. ఇది కూటమి నాయకుల నిబద్ధతకు నిదర్శనం అన్నారు.తుఫాను ప్రభావ సమయంలో కూడా కూటమి ప్రభుత్వం ముం దస్తు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు రక్షిం చిందని ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.వైసీపీ నేత లకు ఇప్పుడు చేయడానికి ఏమీలేక కాశీబుగ్గ ఘటనను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు ఈ నాటకాలను బహిరం గంగా చూస్తున్నారు అని వ్యాఖ్యానించారు.
అంతేకాదు, గతంలో బస్సు ప్రమాదాలు, మత సంఘర్షణలు జరిగినప్పుడు కూడా వైసీపీ నేత లు అదే విధంగా శవ రాజకీయాలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.
చివరగా ఆయన వ్యాఖ్యానిస్తూ నిజంగా వైసీపీకి ప్రజల పట్ల బాధ్యత ఉంటే, వారి నేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలోకి వచ్చి ప్రజా సమ స్యలపై మాట్లాడాలి, కానీ ఇలాగే చిల్లర ఆరోప ణలు చేయడం మానుకోవాలి అన్నారు.

# సప్పర్లలో బీఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్ సమస్యలు- ప్రజలు తీవ్ర ఇబ్బందులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, గాలికొండ పంచాయతీ పరిధిలోని సప్పర్ల గ్రామంలో నిర్మించిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుండి సిగ్నల్స్ రాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సప్పర్లతో పాటు చట్రాపల్లి, కొత్తూరు, సువ్వపల్లి, పనసబంద, ధర్మపురం, నూతి బంధ వంటి గ్రామాల ప్రజలు కూడా ఈ టవర్ సిగ్నల్‌పైనే ఆధారపడి ఉన్నారు. సిగ్నల్ సరిగా అందకపోవడంతో ఆ ప్రాంతంలోని సమాచార వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. మొబైల్ కమ్యూనికేషన్ తో పాటు ఆన్‌లైన్ సేవలు, అత్యవసర సంబంధాలు నిలిచిపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి, సప్పర్లలోని బీఎస్ఎన్ఎల్ టవర్‌కు మరమ్మతులు చేపట్టి సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాలంటూ పలువురు స్థానికులు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గెమ్మెలి రవి, జర్త ప్రసాద్, పాతుని పద్మనాభం, లంక పాకల పేసా కార్యదర్శి మరియు జీకే వీధి వైసీపీ క్రిస్టియన్ సెల్ నాయకుడు కొర్ర రాంబాబు (జాషువా) తదితరులు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# తుఫాను బాధిత మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత

నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలత





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 02 :**తుఫాను ప్రభావంతో ఉపాధి కోల్పోయిన మ త్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం చేయూత గా ముందుకొచ్చింది. మధురవాడ 5వ వార్డులో తుఫాను బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను కార్పొ రేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ప్రభు త్వం ప్రజల పట్ల నిబద్ధతతో ముందుకు సాగు తోంది. తుఫాన్ సమయంలో మత్స్యకారు లు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ప్రతి కుటుంబానికి అవసరమైన ఆహార సామా గ్రిని అందజేయడం జరిగింది అని తెలిపారు. ఆమె వివరించిన ప్రకారం, ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటర్ వంటనూనె, అలాగే బంగాళాదుం పలు, ఉల్లిపాయలు చెరో కిలో చొప్పున పంపిణీ చేశారు.హేమలత మాట్లాడుతూ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపించినప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో అధికారులు, సిబ్బంది సమయానుకూలంగా చర్యలు తీసుకొని నష్టాన్ని తగ్గించారు. ప్రభు త్వం తరపున మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందిస్తాం అని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాం ద్రాశి అప్పలరాజు, వార్డ్ అధ్యక్షుడు సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి ఈగల రవి కుమార్, కొండపు రాజు, శ్రావణ్, సరస్వతి, అన్నపూర్ణ, నూకరాజు, రవి, శ్రీను, రమణ మూర్తి, నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోరు తీశారు... మోటారు మరిచారు!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 2**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం పరిధిలోని ఈదులబంద గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా తలెత్తింది. గ్రామీణ నీటిపారుదల శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా సుమారు ఆరు నెలల క్రితం గ్రామంలో కొత్తగా బోరు తవ్వించినప్పటికీ, దానికి మోటార్ అమర్చకపోవడంతో గ్రామస్తులు ఇంకా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.తాజాగా తుఫాను ప్రభావంతో గ్రామంలోని తాగునీటి వనరులు దెబ్బతినడంతో పరిస్థితి మరింత క్లిష్టమైందని వైసీపీ మండల కార్యదర్శి, జీ.కే. వీధి సోషల్ మీడియా అధ్యక్షుడు పాతుని లక్ష్మణరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ "బోరు తవ్వించినా మోటారు అమర్చకపోవడం వల్ల మహిళలు, గ్రామస్థులు తాగునీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.అధికారులు తక్షణమే స్పందించి బోరుకు మోటారు అమర్చి సమస్యను పరిష్కరించాలి,"అని విజ్ఞప్తి చేశారు.గ్రామస్థులు కూడా తక్షణ చర్యలు తీసుకొని ఈదులబంద గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె సిద్ధం



సిఐటియు హెచ్చరిక.

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 2:-**ఏపీ ఎఫ్డిసి కాఫీ తోటల కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు.
చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని ఏపీ ఎఫ్డిసి కిన్నెర్ల కాఫీ తోటలో పనిచేస్తున్న కార్మికులను కలిసిన ఆయన మాట్లాడుతూ.సమ్మె నోటీసు ఇచ్చి 20 రోజులు గడిచినా యాజమాన్యం నుంచి స్పందన లేదు దారుణం" అని మండిపడ్డారు. కార్మికుల వేతనాలు తగిన విధంగా పెంచాలని, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, పండ్ల ధరలు పెరిగిన దృష్ట్యా కూలీల జీవన స్థాయి కష్టసాధ్యమైందని వివరించారు.
ఏపీ ఎఫ్డిసి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా కాఫీ తోటలునాశనమవుతున్నాయని, సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.
ఈ పరిస్థితుల్లో కార్మికులు 6వ తేదీ నుంచి సమ్మెకు సిద్ధం కావాలి. అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో హెల్పర్ బాలకృష్ణ, కార్మికులు రాములమ్మ, లక్ష్మి, సుబ్బమ్మ, రోహిణి, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సొంత డబ్బుతో రహదారి మరమ్మతు చేయించిన సర్పంచ్ భాగ్యవతి

- సరైన రహదారిలేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లు.
- అధికారులు స్పందించకపోవడంతోనే సొంత నిధులు కేటాయించి జెసిబి సహాయంతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాము.
- జర్రేల పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 02.**మండలంలో గల జర్రేల పంచాయితీ, జర్రేల గ్రామం నుండి సున్నంకోట మీదుగా మండిభ గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల మట్టి రోడ్డు పంచాయతీ సర్పంచ్ బొరగం భాగ్యవతి తన సొంత నిధులతో మరమ్మతు పనులు చేయించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ భాగ్య మాట్లాడుతూ.. తుపాను కారణంగా భారీ వర్షాలు నేపద్యంలో జర్రేల పంచాయితీ కేంద్రములో వెళ్ళే ప్రధాన రహదారి పై మట్టి కొట్టుకుపోయి అధ్వానంగా తయారైందన్నారు. దీంతో వాహనదారులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొందన్నారు. ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని, దీంతో తమ సొంత డబ్బులతో జెసిబి పెట్టి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టామన్నారు. తుపాను కారణంగా రోడ్డుపై గ్రావెల్ మట్టి మొత్తం కొట్టుకొని పోయిందని, రోడ్డు మధ్యన భారీ గోతులు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు వచ్చిందన్నారు. మండిభ రేషన్ డిపో నుండి ఈ రహదారి మీదుగా బియ్యము నిత్యవసర సరుకులు ఆటో, ద్విచక్ర వాహనాలపై తెచ్చే క్రమంలో ప్రజలు ఇబ్బందులు గురి అవుతున పరిస్థితినీ తెలుసుకొని తన సొంత డబ్బుతో మరమ్మతు పనులు చేపట్టమన్నారు. సర్పంచ్ భాగ్యవతి చేసిన పనులకు పంచాయతీ ప్రజలు, మండల వాసుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల వైసిపి ఉప అధ్యక్షులు సుందర్ రావు, వైసీపీ నాయకులు సురేష్, వార్డు మెంబర్ పరశురాం, నాగరాజు పంచాయతీ వాసులు కేశవరావు, రామరాజు, సూరి, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా భక్తుల భద్రతకు పటిష్ఠ ఏర్పాట్లు

- సముద్రతీర, నదీ తీర ప్రాంతాల్లో ప్రధాన భద్రతా చర్యలు
- అనకాపల్లి జిల్లా పోలీసులకు ఆదేశాలిచ్చిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 2 :** కార్తీక మాసం ప్రారంభమవడంతో దేవాలయాలు, నదీతీరాలు, సముద్రతీర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, పోలీసులు ఇప్పటికే భక్తులు అధిక సంఖ్యలో చేరే ప్రాంతాల్లో బందోబస్తు కట్టుదిట్టం చేశారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతీ రోజు, ముఖ్యంగా సోమవారాలు, పౌర్ణమి, కార్తీక దీపోత్సవం, నాగవల్లి స్నానం వంటి సందర్భాల్లో విశేష భక్తసమాగమం ఉండనుంది. సముద్రతీర ప్రాంతాలు, నదీ తీరాలు, ముఖ్యంగా భీమిలి, అప్పికట్ల, యారడ, నక్కపల్లి, పాయకరావుపేట వంటి ప్రాంతాల్లో బలమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.
భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను నియమించారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక మహిళా పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేశారు. వినోద ప్రదేశాలు, వనభోజన స్థలాలు, పిక్నిక్ స్పాట్లలో పెట్రోలింగ్‌ను పెంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. శివాలయాల పరిసరాల్లో దొంగతనాలు, పిక్‌పాకెటింగ్, ఈవ్ టీజింగ్ వంటి సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు.

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందేశం..**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ కార్తీక మాసం అనేది భక్తుల ఆధ్యాత్మిక తపస్సుకు, శ్రద్ధా భావానికి ప్రతీక. ఈ పవిత్ర మాసంలో ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా తమ ఆచారాలు, స్నానాలు, పూజలు నిర్వహించేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు పోలీసు శాఖ సూచనలను పాటించి సహకరిస్తే, అందరూ సురక్షితంగా ఉత్సవాలను జరుపుకోవచ్చు," అని తెలిపారు. అలాగే ఆయన హెచ్చరిస్తూ భక్తుల భద్రతకు విఘాతం కలిగించే చర్యలు, నిబంధనల ఉల్లంఘన, చట్టవిరుద్ధ ప్రవర్తన కనిపించినపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం. సమాజంలో శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరుతున్నాము," అని తెలిపారు.

**ట్రాఫిక్ మరియు పర్యవేక్షణ చర్యలు..**

ప్రధాన శివాలయాల వద్ద అదనపు సిబ్బంది నియామకం చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. వనభోజన ప్రాంతాలు, పిక్నిక్ స్పాట్లలో యువత మధ్య గొడవలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. భక్తులు పోలీసు శాఖ సూచనలు పాటించి, భద్రతా చర్యలకు సహకరించాలి. అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినపుడు వెంటనే దగ్గరలోని పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# మా నూతన పంచాయతీ భవనాన్ని మాకు అందుబాటులో నిర్మించండి.

హుకుంపేట మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ జన్ని మాత్యరాజు దొర



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 2** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం బి బొడ్డపుట్టు. నూతన గ్రామపంచాయతీ భవనాన్ని. ప్రజలకి అందుబాటులో ఉండే స్థలంలో నిర్మించాలని ఏడు గ్రామ ప్రజలు కోరుతున్నారు ఆయా పంచాయతీ గ్రామాలన్నీ. పోట్టుపనసలో స్థలం కేటాయించి భవన నిర్మాణం చేయాలని దాదాపు 7 గ్రామాల ప్రజలు కోరుతున్నారు దాదాపుగా పంచాయితీ మూలాలని పొట్టుపనస గ్రామానికి అతి చేరువులోనివేనని ఆయా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు బొడ్డ పుట్టు గ్రామపంచాయతీ శివారులో ఉండటంవల్ల ప్రజలకు అందుబాటుగా ఉండే అవకాశం లేదని ఆయా గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. అయితే కొంతమంది నాయకులు మరియు అధికారులు దీన్ని తప్పు తోవా పట్టించే ఆలోచనలో ఉన్నారని ఇలాంటి చర్యలు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ జన్ని మాత్యరాజు దొర అన్నారు ఈ కార్యక్రమంలో బి తాడి పుట్టు సర్పంచ్ సర్పంచ్. పాడి ఆచులమ్మ. తెలుగుదేశం సీనియర్ నాయకులు పాడి బాలన్న పిసా నాయకులు వార్డు నెంబర్లు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భక్తుని అపూర్వ దాతృత్వం

శ్రీ సింహాద్రినాధ శాశ్వత నిత్య అన్నప్రసాద నిధికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 2 :** భగవంతుని సేవలో తమ భాగస్వామ్యం చూపిస్తూ భక్తులు అనేక రకాల పుణ్యకార్యాలు చేస్తున్నారు. వాటిలో నిత్య అన్నదానం ఒక అత్యంత పుణ్యమయమైన సేవా కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ స్వామివారి దర్శనార్థం సింహాచలక్షేత్రానికి వచ్చే వేలాదిమంది భక్తులకు అన్నప్రసాదం అందించబడుతుంది. ఈ నిత్య సేవా కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పంతో, విశాఖపట్నం నగరంలోని సింహాచలం, రాజీవ్ కాలనీకి చెందిన శ్రీ లంకా జయ మౌర్య సాయి తన భక్తి భావంతో రూ.ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలను సింహాద్రినాధ శాశ్వత నిత్య అన్నప్రసాద పథకం నిధికి" ఉదారంగా విరాళంగా సమర్పించారు.
దాత లంకా జయ మౌర్య సాయి స్వయంగా దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయం నందు ఉన్న విరాళ కౌంటర్లో నగదు చెల్లించి, అధికారిక రసీదును స్వీకరించారు. అనంతరం, ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి సునీల్ కుమార్, దేవస్థానం తరపున శ్రీ సింహాద్రినాధ శాశ్వత నిత్య అన్నప్రసాద పథకం బాండ్‌ను దాతకు అందజేశారు. దాత దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి, దాతకు ఆశీర్వాదాలు అందించారు. తరువాత దేవస్థానం తరఫున స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.
దేవస్థానం అధికారులు, లంకా జయ మౌర్య సాయికి భక్తి మరియు దాతృత్వాన్ని హృదయపూర్వకంగా ప్రశంసిస్తూ, ఆయన చేసిన విరాళం స్వామివారి సేవలో ఒక ప్రేరణాత్మక ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. భక్తితో దాతృత్వం ద్వారా నిత్య అన్నప్రసాద పథకం మరింత బలపడుతుంది. ఇలాంటి సేవాభావం కలిగిన భక్తులు ముందుకు రావడం సింహాచలక్షేత్ర మహిమను మరింత విస్తరింపజేస్తుంది. శ్రీ సింహాద్రినాధ స్వామివారి కృపా ప్రసాదం సమస్త భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని దేవస్థానం ఆకాంక్షిస్తోంది. సేవామూర్తులైన భక్తులు ఇలాగే స్వామివారి సేవలో భాగస్వాములై, "నిత్యాన్నదానం -నిత్య సేవ" అనే దివ్య కార్యం నిరంతరంగా కొనసాగాలని ప్రార్థన.

# అంగరంగ వైభవంగా సింహాచలంలో స్వామివారి నిత్య కల్యాణం

పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో ఘనంగా జరిగిన పుణ్యోత్సవం







**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 2 :** ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం, ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం నాడు స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ప్రతి రోజు జరుగుచున్న ఆర్జిత సేవల్లో ఒకటైన ఈ నిత్య కల్యాణం ఈరోజు మరింత భక్తిశ్రద్ధల మధ్య అత్యంత భక్తిపరవశంగా సాగింది. అర్చక స్వాములు ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామివారిని ఉభయ దేవేరులతో కలసి మండపములో అధిష్ఠింపజేశారు. అనంతరం పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చేయించి, పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు నిర్వహించారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ అనంతరం జీలకర్ర%-%బెల్లం కలయిక, మాంగల్యధారణ, తలంబ్రాల కార్యక్రమం భక్తిని ఉప్పొంగించేలా జరిగింది. మంత్రపుష్పాలు, వేదఘోషల నడుమ స్వామివారి కళ్యాణం సాక్షాత్కారంలా కనువిందు చేసింది. అనంతరం మంత్రపుష్పం, మంగళాశాసనాలు పూర్తిచేసి, పాల్గొన్న భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించారు. ఈ నిత్య కల్యాణానికి స్థానిక భక్తులతో పాటు దూర ప్రాంతాల నుండి కూడా అనేక మంది భక్తులు విచ్చేశారు. కల్యాణోత్సవం సందర్భంగా మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో సింహాచల క్షేత్రం దివ్యమయ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు స్వామివారి దివ్య దంపతుల ఆశీర్వాదాలను అందుకుని సంతృప్తితో తరించారు. ప్రతిరోజూ నిర్వహించే నిత్య కల్యాణం భక్తులకు ఆధ్యాత్మిక పరవశాన్ని, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. ప్రతి ఒక్క భక్తుడు ఈ ఆర్జిత సేవలో పాల్గొని స్వామివారి దివ్యకృప పొందాలని మనవి."

# మంచినీటి బోరుకు శంకుస్థాపన. చేసిన ఎంపీపీ కూడా రాజబాబు



**పెన్ పవర్ హుకుంపేట నవంబర్ 2 :**
అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ హుకుంపేట గ్రామంలో టీచర్స్ కాలనీలో మండల పరిషత్ నిధులు 10 లక్షల రూపాయలతో మంచినీటి సదుపాయం కల్పించేందుకు ఎంపీపీ రాజబాబు చేతుల మీదుగా బోరు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు హుకుంపేట పంచాయితీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీపీకి సర్పంచ్ పూర్ణిమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం అభివృద్ధి చెందాలని దానికోసం నేను సాయశక్తుల ప్రయత్నం చేస్తున్నానని గతంలో కూడా హుకుంపేట మండల కేంద్రంలో అనేక సీసీ రోడ్లు మంజూరుకు చేశామని ఆయన అన్నారు అంతేకాకుండా మండలంలో అనేక గ్రామాలలో మంచినీటి సదుపాయం సిసి రోడ్లు గ్రావిటీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు వంటివి నిర్మాణాలు చేపట్టామని ప్రజల ఆదరభిమానాలు ఇలాగే కొనసాగితే. మండల అభివృద్ధి ఇంకా బాగుంటుందని అల్లూరి జిల్లాలో అన్ని మండలాలకు హుకుంపేట మండలం ఒక ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ కొమ్మ రమా, వార్డ్ మెంబర్స్ నాగబాబు వార్డ్ మెంబర్స్ కొర్ర.నాగబాబు, దలాయి.లక్ష్మణ్ పేసా కమిటీ సభ్యులు కాసులు.గోవింద్, మజ్జి.నాగమణి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# నిజాయితీతో మానవత్వం నిలబెట్టిన షబానా ఆజ్మీ పోలీసుల, ప్రజల ప్రశంసలు

- నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది షబానా ఆజ్మీ



**ములగాడ ,పెన్ పవర్, నవంబర్ 02 :**మనసున్న మనిషి ఎక్కడ ఉన్నా మనుగడకు న్యాయం చేస్తాడు. ఆ మాటను నిజం చేసింది కిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అనపర్తి షబానా ఆజ్మీ. విశాఖ నగరంలోని షీలానగర్ నివాసి అయిన ఆమె, నిజాయితీతో ఆదర్శంగా నిలిచారు.శనివారం ఉదయం విధులకు వెళ్తుండగా, గాజువాక డిపో సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట రోడ్డుపై ఒక పర్స్ కనిపించింది. వెంటనే ఆ పర్సును తీసుకుని జాగ్రత్తగా భద్రపరచి, తన భర్త దళిత నాయకుడు అనపర్తి సైదా సుదర్శన్‌కి విషయం తెలిపింది. భార్యాభర్తలు ఇద్దరూ ఆలస్యం చేయకుండా గాజువాక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంఘటనను శాంతిభద్రతల విభాగ ఎస్సై సూర్యకళకు వివరించి, పర్సును అప్పగించారు.తరువాత పోలీసులు ఆ పర్సులోని ఆధార్, పాన్ కార్డుల ఆధారంగా యజమాని వివరాలు కనుగొని, రూ 25,000 నగదుతో సహా ఆ పర్సును అసలైన వ్యక్తికి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా గాజువాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి షబానా ఆజ్మీని అభినందిస్తూ, నేటి రోజుల్లో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు చాలా అరుదు. ఆమె చర్య సమా జానికి ఆదర్శం అని ప్రశంసించారు.కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది కూడా షబానా ఆజ్మీ నిజాయితీని ప్రశంసించి ఆమెను అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు




**దక్షిణం పెన్ పవర్ నవంబర్ 2:**ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి మురళీ మనోహర్ అధ్యక్షతనవిశాఖ దక్షిణ నియోజకవర్గం లో గల వివేకానంద విద్యా నికేతన్ లో జిల్లా సంబంధించి నూతన అధ్యక్షులు ఎన్నిక ప్రక్రియ జరిగింది ఎన్నికల పరిశీలకులుగా సీనియర్ అసోసియేషన్ సభ్యులు బి మణికుమార్ రాజు ప్రసాద్ వి ఎస్ టి నాయుడు సత్యనారాయణ ఉండి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు సీనియర్ సభ్యులకు అధ్యక్షులుగా పోటీపడి అవకాశం కల్పిస్తూ సభ్యత్వం ఉన్న ప్రతి సభ్యులకు ఓటు హక్కును కల్పించడం జరిగింది. అధ్యక్షులుగా కొణతాల శ్రీనివాస్( శ్రీ గాయత్రి దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్) నియమితులైన నూతన అధ్యక్షులు సమక్షంలో సీనియర్ సభ్యుల సలహా మేరకు ప్రధాన కార్యదర్శిగా సూరిబాబు ప్రధాన కార్యదర్శిగా ఏ ఆదినారాయణ కోశాధికారిగా ఈ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా జేమ్స్ జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని వివిధ నియోజకవర్గాల అధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారందరికీ ప్రమాణ స్వీకారం చేయిస్తూ వారందరికీ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి మురళీ మనోహర్ మాట్లాడుతూ అసోసియేషన్ కేఎస్ఎన్ మూర్తి స్థాపించిందని ఆయన గత సంవత్సరం స్వర్గస్తులయ్యారని ఆయన బడ్జెట్ స్కూలు కోసం ఎంతో కృషి చేశారని ఆయన ఆశయ సాధన ముందుకు తీసుకెళ్ల క్రమంలోనే ఎన్నికల ప్రక్రియ నిర్వహించామని అసోసియేషన్ లో కేవలం చిన్న చిన్న స్కూల్స్ మాత్రమే ఉన్నాయని వాటి మనుగడ కోసమే మా పోరాటమని మేమేమీ ధనార్జన కోసం స్కూల్స్ స్థాపించలేదని విద్యా వ్యాప్తి కోసమే మీ అందరిని కృషి చేస్తున్నామని అలాగే నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు నాపై ఉంచిన ఈ భారాన్ని మీ అందరి ఆశీస్సులతో తప్పకుండా ముందుకు నడిపిస్తామని అసోసియేషన్ బలపడ్డానికి నిరంతరం కృషి చేస్తాను అని తెలియజేశారు

# వైట్‌హౌజ్ పిచ్చితనాన్ని ప్రదర్శిస్తోంది: ఒబామా




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మరోసారి రాజకీయ వేదికపై తన గళాన్ని బలంగా వినిపించారు. వర్జీనియా గవర్నర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ప్రస్తుత వైట్ హౌజ్ తీరుపై, ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి అబిగైల్ స్పాన్‌బర్గర్ తరపున జరిగిన బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు అమెరికా రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.

**"మన దేశం చీకట్లోకి నెట్టబడుతోంది"**

ఒబామా తన ప్రసంగంలో దేశంలో నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. "మన దేశం ఈ మధ్య చాలా చీకట్లోకి నెట్టబడుతోంది. మన రాజకీయాలు నైతిక విలువలను కోల్పోతున్నాయి. ప్రతీ రోజూ ఈ వైట్ హౌజ్ నుండి కొత్త అక్రమాలు, నిర్లక్ష్యం, క్రూరత్వం, ఇంకా పిచ్చితనం మాత్రమే బయటకు వస్తున్నాయి" అని ఆయన మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల ద్వారా ఒబామా ట్రంప్ పాలనలో విధానపరమైన లోపాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై పెరుగుతున్న ముప్పును ఎత్తి చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ తన సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజల సమస్యలను విస్మరిస్తున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు.

**ప్రజాస్వామ్యం ప్రమాదంలో: ప్రజలకు ఒబామా పిలుపు**

ట్రంప్ పాలనలో అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడిందని ఒబామా గట్టిగా హెచ్చరించారు. ఈ చీకటి నుండి దేశాన్ని బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని, అందుకోసం తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "మనం ఓడిపోతే, ఈ చీకటి రోజులు ఇంకా ఎక్కువ కాలం కొనసాగుతాయి. కాబట్టి, ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థికి ఓటు వేయడం కేవలం పార్టీకి సంబంధించినది కాదు, ఇది మన ప్రజాస్వామ్యానికి సంబంధించినది."

**వర్జీనియా ఎన్నికలు – ట్రంప్ పాలనకు పరీక్ష**

తాజా వర్జీనియా గవర్నర్ ఎన్నికలు ట్రంప్ పాలన దేశంలో ఎంతమేరకు ప్రభావం చూపుతుందో తేల్చే పరీక్షగా మారిన నేపథ్యంలో ఒబామా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే జాతీయ ఎన్నికలపై, ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలపై డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీల భవితవ్యంపై ప్రభావం చూపనున్నాయి.

ఒబామా వ్యాఖ్యలకు డెమోక్రటిక్ శ్రేణులు మద్దతు తెలుపుతుండగా, రిపబ్లికన్ వర్గాలు మాత్రం తీవ్రంగా స్పందిస్తున్నాయి, ఒబామా గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేస్తున్నాయి. అమెరికా రాజకీయాల్లో ఒబామా జోక్యం మళ్లీ చురుకుగా మారడంతో, రానున్న రోజుల్లో మరింత వాడీవేడీ చర్చ జరిగే అవకాశం ఉంది.

# ట్రంప్‌ది 'టారిఫ్ టెర్రరిజం'.. ఆఖరుకు రామ్ దేవ్ బాబా కూడా ఏసేసుకున్నాడు..




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై పతంజలి ఆయుర్వేద్ సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లను ఆయన "టారిఫ్ టెర్రరిజం"గా అభివర్ణిస్తూ, ఈ విధానాలు మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం తీవ్ర చర్చకు దారితీశాయి.

**'టారిఫ్ టెర్రరిజం'పై బాబా రామ్‌దేవ్ హెచ్చరిక**

బాబా రామ్‌దేవ్ ట్రంప్ పాలనలో అనుసరిస్తున్న కఠినమైన టారిఫ్ విధానాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విధానాలను ఆయన కేవలం వాణిజ్య పోటీగా కాకుండా, "శక్తివంతమైన దేశాలు పేద దేశాలపై చేస్తున్న ఆర్థిక దాడులు"గా పేర్కొన్నారు. "ప్రపంచం ప్రస్తుతం ఆర్థిక యుద్ధం దిశగా సాగుతోంది. ఇది కేవలం దేశాల మధ్య పోటీ కాదు, పేద దేశాలపై శక్తివంతమైన దేశాలు ఆర్థిక దాడులు చేస్తున్నట్లుగా మారింది. ఈ పరిస్థితుల్లో పేద దేశాలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది," అని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఆయన ట్రంప్ విధానాలను సామ్రాజ్యవాద, విస్తరణవాద ధోరణిగా అభివర్ణించారు. ప్రపంచ శక్తి కేవలం కొద్ది మంది వ్యక్తుల చేతిలో కేంద్రీకృతం కావడం ప్రమాదకరమని, ప్రతి దేశం తమ హద్దుల్లో ఉంటూ పరస్పర అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు.

**స్వదేశీ ఉద్యమం: ఆర్థిక యుద్ధానికి ప్రత్యామ్నాయం**

ప్రపంచం ఆర్థిక యుద్ధం వైపు అడుగులు వేస్తున్న తరుణంలో, బాబా రామ్‌దేవ్ భారతీయులకు 'స్వదేశీ' ఉద్యమం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్వదేశీ ఉద్యమం అనేది ఎవరిపైనా ఆధారపడకుండా, స్వయంసమృద్ధి సాధించే దిశగా అడుగు. ఇది ప్రస్తుత ఆర్థిక యుద్ధానికి సరైన ప్రత్యామ్నాయం అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి భారతీయుడు దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

**పతంజలి: దేశీయ విజయం, అంతర్జాతీయ విస్తరణ**

బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణతో కలిసి 2006లో స్థాపించిన పతంజలి ఆయుర్వేద్ సంస్థ ఆయుర్వేద ఔషధాలు, సౌందర్య ఉత్పత్తులు, ఆహార పదార్థాలు వంటి రంగాల్లో భారీ విజయాన్ని సాధించింది. దేశీయంగా బలపడిన ఈ సంస్థ ప్రస్తుతం అమెరికా సహా అనేక అంతర్జాతీయ మార్కెట్లలో తమ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇలాంటి సమయంలో రామ్‌దేవ్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వాణిజ్య విధానాలపై ఆయనకున్న దృక్పథాన్ని, దేశీయ ఆర్థిక వ్యవస్థ పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

బాబా రామ్‌దేవ్

సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో ట్రంప్ విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి, భారతీయ 'స్వదేశీ' ఉద్యమం అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాన్ని ఏ మేరకు ఎదుర్కోగలదనే అంశాలపై చర్చ మరింత వేడెక్కే అవకాశం ఉంది.

# భారీ ఫైన్ వేసి కోచింగ్ సెంటర్లకు తిక్క కుదుర్చిన సీసీపీఏ




**హైదరాబాద్ పెన్ పవర్:** చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవటం అనే నానుడిని వినే ఉంటారు. ఇప్పుడు చెప్పే ఉదంతం అంతకు మించింది. మోసం చేయటం ద్వారా వ్యాపారం చేయాలన్న దుర్మార్గ ఆలోచనలతో వ్యవహరించే కోచింగ్ సెంటర్లకు తాజాగా దిమ్మ తిరిగేలా భారీ ఫైన్ షాక్ తగిలింది. సివిల్స్ (ఐఏఎస్, ఐపీఎస్) కోచింగ్ సెంటర్లు అభ్యర్థుల్ని పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు వీలుగా తప్పుడు మార్గాన్ని ఆశ్రయించాయి. ఇందుకోసం ఇప్పటికే యూపీఎస్సీలో విజయం సాధించిన అభ్యర్థుల పేరుతో కోచింగ్ సెంటర్లు ఓపెన్ చేస్తూ.. మోసం చేస్తున్నాయి.

ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థుల పేరుతో ఈ కోచింగ్ సెంటర్లను తెరుస్తున్నారు. దీంతో.. సదరు విజేత గైడెన్స్ ఉంటుందన్న తప్పుడు భావనకు పలువురు కలిగే పరిస్థితి. తీరా చూస్తే.. ఆడ్మిషన్ల కక్కుర్తితోనే ఈ తరహా తప్పుడు పనులకు పాల్పడుతున్నాయి. ఈ విషయాన్ని 2021లో ఆలిండియా స్థాయిలో 96వ ర్యాంకు సాధించిన మణిశుక్లా.. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ)కి ఫిర్యాదు చేశారు. మరో అకాడమీతో కలిసి ఆ సంస్థ నిర్వహించిన ఒక్క మాక్ ఇంటర్వ్యూకు హాజరైనట్లుగా మణిశుక్లా పేర్కొన్నారు. తమ కోచింగ్ కారణంగానే మణిశుక్లా సివిల్స్ ను క్రాక్ చేసినట్లుగా తప్పుడు ప్రచారాన్ని షురూ చేశారు. ఈ అంశాన్ని గుర్తించిన అతను సీసీపీఏకు కంప్లైంట్ చేశారు. 2020లో ఆలిండియా ర్యాంకర్ నటాష గోయల్ (175వ ర్యాంక్) సాధించగా..అతడి ఫోటోను కూడా అభిమన్యూ ఐఏఎస్ అకాడమీ వినియోగించింది. అంతేకాదు.. తమ సంస్థ పెట్టినప్పటి నుంచి 2200 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించినట్లుగా ప్రచారం చేసుకుంది.

వీరికి సంబంధించిన వివరాల్ని మాత్రం పేర్కొనలేదు. అక్కడితో ఆగని ఈ సంస్థ 2023లో కూడా 139 మంది తమ వద్ద కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధించినట్లుగా పేర్కొన్నారు. అందులో 88 మంది తమకు తాముగా స్వయంగా ప్రిపేర్ అయి క్రాక్ చేసనట్లుగా గుర్తించారు. ఈ రెండు ఉదంతాలతో పాటు..తమకు అందిన ఫిర్యాదులతో సదరు సంస్థలకు భారీగా ఫైన్ విధిస్తూ షాకిచ్చారని చెప్పాలి.

# కూల్చివేతలే కాదు హైడ్రా ఇలా కూడా చేస్తుంది బాస్



**హైదరాబాద్ పెన్ పవర్:** కీలక స్థానాల్లో ఉండే వారు విమర్శలకు అతీతంగా వ్యవహరించటం అంత తేలికైన విషయం కాదు. అదే విధంగా న్యాయం చేసే క్రమంలో జరిగే కొన్ని లోటుపాట్లు చేసిన మంచిని సైతం ఖరాబు చేస్తుంటాయి. అయితే.. ఇందుకు భిన్నంగా వ్యవహరించింది హైడ్రా. మొదట్లో హైడ్రా వేసిన తప్పటడుగుల్ని కాసేపు పక్కన పెడితే.. ఇటీవల కాలంలో ఆ సంస్థ చేస్తున్న పనులు విమర్శకులు సైతం ప్రశంసించే పరిస్థితి. ప్రభుత్వ భూములు.. చెరువులు.. కుంటలు.. నాలాలు అక్రమించే వారికి చుక్కలు చూపిస్తున్న వైనం..గతంలో హైడ్రాకు జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేస్తూ అంతకంతకూ దాని ఇమేజ్ పెరుగుతోంది. శనివారం అమీన్ పూర్ (చందానగర్ సరిహద్దుల్లో ఉంటుంది. సాంకేతికంగా మెదక్ జిల్లా పరిధిలోకి వస్తుంది) లో ఒక భారీ అపార్ట్ మెంట్ భవనాన్ని కూల్చేసిన (?) వైనం చూసినప్పుడు.. హైడ్రా కమిట్ మెంట్ ఎంత పక్కాగా ఉందన్నది అర్థమవుతుంది.అంతేకాదు.. జరిగిన తప్పును ఒప్పు చేసే క్రమంలో దూకుడు ప్రదర్శించకుండా.. విమర్శలకు తావివ్వని వైనం ఆసక్తికరంగా మారింది. అయితే.. ఇదేమీ మీడియా ఫోకస్ కాకపోవటం నిజంగానే దాని బ్యాడ్ లక్ గా చెప్పాలి. విషయాన్ని సూటిగా.. సింపుల్ గా చెప్పాలంటే.. ఒక బిల్డర్ అతని భాగస్వాములు ఐదు అంతస్తుల అపార్ట్ మెంట్ నిర్మించారు. అయితే.. అందులో కొంత ప్రభుత్వ భూమి.. మరికొంత బిల్డర్ సొంతభూమి ఉంది. అంటే.. నిర్మాణదారు తన సొంత భూమితో పాటు ప్రభుత్వ భూమిని అక్రమించుకొని ఐదు అంతస్తుల భారీ భవనాన్ని నిర్మించారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన హైడ్రా.. ఐదు అంతస్తుల్లో నిర్మించిన అపార్టు మెంట్ లో కొంత భాగం ప్రభుత్వ భూమిని అక్రమించి నిర్మించినట్లుగా గుర్తించారు. అన్ని రికార్డుల్ని పక్కాగా సేకరించి.. వారు చేసింది తప్పన్న విషయాన్ని గుర్తించి..శనివారం ఉదయం బాహుబలి క్రేన్ ను తీసుకొచ్చి కూల్చివేతలు చేపట్టారు. ఇక్కడే హైడ్రాను ప్రత్యేకంగా అభినందించాలి.తాను చట్టబద్ధంగా వ్యవహరిస్తానన్న విషయాన్ని స్పష్టం చేస్తూ.. ప్రభుత్వ భూమిలో నిర్మించిన అపార్టుమెంట్ భాగాన్ని కూల్చేశారు. అంటే.. మొత్తంఅపార్టుమెంట్ ను కూల్చలేదు. కేవలం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కొన్ని టూ బీహెచ్ కే.. కొన్ని త్రీ బీహెచ్ కేలను మాత్రమే కూల్చేశారు. మిగిలిన భవనాన్ని అలానే ఉంచేశారు. అంటే.. ఐదు అంతస్తుల అపార్టుమెంట్ ను ప్రభుత్వ స్థలంలో ఉన్న భాగాన్ని కూల్చేసి.. మిగిలిన భాగాన్ని అలానే వదిలేశారు. ఇంత జాగ్రత్తగా వ్యవహరించటం నిజంగానే అభినందనీయం.

అక్రమ నిర్మాణం పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేపట్టకుండా.. ఎవరూ వేలెత్తి చూపని రీతిలో వ్యవహరించారు. బ్యాడ్ లక్ ఏమంటే.. తెలుగు మీడియాలో ఒకరిద్దరు మినహా.. మిగిలిన వారంతా కూడా ఐదు అంతస్తుల అపార్టుమెంట్ భవనాన్ని హైడ్రా కూల్చేసిందని వార్తలు ఇవ్వటం గమనార్హం. ఇటీవల కాలంలో హైడ్రా చాలానే నిర్మాణాల్ని కూల్చేసింది. అయితే.. తాజా ఉదంతం మాత్రం రోటీన్ కు భిన్నమైనది. మామూలుగా అయితే ఇలాంటి విషయాల్ని ప్రత్యేకంగా పేర్కొంటూ మీడియాలో వార్తలు ఇవ్వాలి. అందుకు భిన్నంగా హైడ్రా కూల్చివేతలంటూ నిజాన్ని పక్కన పెట్టేసినట్లుగా వార్తలు ఇవ్వటం చూస్తే.. సున్నితత్వాన్ని మిస్ అవుతున్నామా? అన్న భావన కలుగక మానదు.

# భారత్‌పై పాక్ 'పరోక్ష యుద్ధం' ఆరోపణలు: అఫ్గాన్ ఘర్షణలతో బిజీగా ఉంచాలనే వ్యూహమట




**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ప్రస్తుతం నెలకొన్న ఘర్షణల వెనుక భారతదేశం ఉందని, తమను "ఘర్షణలతో బిజీగా ఉంచాలనే వ్యూహం"లో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

**ఖవాజా ఆసిఫ్ ఆరోపణల సారాంశం**

ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "భారత్ తూర్పు (భారత్–పాక్), పశ్చిమ (పాక్–అఫ్గాన్) సరిహద్దులపై మాకు సమస్యలు సృష్టిస్తోంది." "అఫ్గాన్‌తో వివాదాలను ముద్రించాలనే ప్రణాళికలతో భారత్ పరోక్షంగా జోక్యం చేసుకుంటోంది." అఫ్గాన్ ఘర్షణలతో పాటు, 'ఆపరేషన్ సిందూర్' వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఆయన భారత్‌పై విమర్శలు గుప్పించారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచే భారత్ పాకిస్థాన్‌పై పరోక్ష యుద్ధం కొనసాగిస్తోందని, దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆసిఫ్ తెలిపారు. "అవసరమైతే ఆ ఆధారాలను అంతర్జాతీయ వేదికపై బయటపెడతాం," అని ఆయన హెచ్చరించారు.

**అఫ్గాన్‌పై పాక్ వైఖరి**

సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గాన్ పౌరుల సమస్యను పాక్ ఇప్పటికే అంతర్జాతీయ వేదికల్లో లేవనెత్తిందని ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. "అఫ్గాన్ భూభాగం నుంచి జరిగే ఏదైనా చట్టవిరుద్ధమైన చర్యలకు ఆ దేశమే బాధ్యత వహించాలి," అని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ తరఫున ఎలాంటి శత్రుత్వ చర్యలు జరగడం లేదని, కాల్పుల విరమణ ఉల్లంఘనకు అఫ్గాన్ బలగాలే కారణమని ఆయన ఆరోపించారు.

**శాంతి చర్చల ప్రయత్నాలు**


ఇటీవల పాక్–అఫ్గాన్ సరిహద్దుల్లో ఘర్షణలు పెరిగినప్పటికీ, తుర్కియే , ఖతార్ దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తూ శాంతి చర్చలకు వేదిక కల్పించాయి. నవంబర్ 6న ఇరుదేశాల ప్రతినిధులు మరోసారి చర్చలకు కూర్చోనున్నారు.పాకిస్థాన్ నాయకులు తమ లోపలి రాజకీయ, భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్‌పై నిందలు మోపడం పాత వ్యూహమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అఫ్గానిస్థాన్‌తో ఘర్షణల నేపథ్యంలో అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నంగానే ఈ తాజా ఆరోపణలను చూస్తున్నారు.

# ఫ్రమ్ వైసీపీ టు టీడీపీ.. కోవూరు సమ్ థింగ్ స్పెషల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ పాలిటిక్స్‌లో కోవూరు నియోజకవర్గంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనదైన రాజకీయంతో దూసుకుపోతున్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రతిపక్షం వైసీపీ ఇప్పట్లో కోలుకోలేని పరిస్థితి కనిపిస్తోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వైసీపీ స్వయంకృతంతోపాటు ఎమ్మెల్యే వేమిరెడ్డి వ్యవహారశైలి కోవూరు రాజకీయాలను ఆసక్తికరంగా మార్చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో అధికార టీడీపీలో చాలా నియోజకవర్గాల్లో గ్రూపు తగాదాలు పెరిగిపోతున్నాయి. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ గ్రూప్ వార్ పై సీరియస్ అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కోవూరు రాజకీయం కాస్త స్పెషల్ గా ఉందని విశ్లేషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీ చాలా నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యలను ఎదుర్కొంటోంది. దీనికి రకరకాల కారణాలు ఉన్నాయని అంటున్నారు. అందులో ప్రధానంగా మిత్రపక్షాలతో సర్దుబాటు ఒక సమస్య అయితే, ఎన్నికల ముందు వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చి ఎమ్మెల్యేలైన నేతల ఒంటెద్దు పోకడలు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు అప్పటివరకు పార్టీలో ఉన్నవారిని తొక్కేసే విధంగా నడుచుకోవడం పలు చోట్ల వివాదాలకు కారణం అవుతోంది. ఇందుకు నెల్లూరు జిల్లాలోనే ఉన్న కావలి నియోజకవర్గాన్ని ఒక ఉదాహరణగా చూపుతున్నారు. కానీ, అదే జిల్లాలో ఉన్న కోవూరు నియోజకవర్గంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు టీడీపీ అధిష్టానానికి ఒక ఓదార్పుగా చెబుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. కొత్తగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఈ మహిళా నాయకురాలు 'అమ్మ'లా అందరికీ దగ్గర అవుతున్నారని అంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు తన సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ అందుబాటులో ఉంటున్నారు. దీంతో ప్రతిపక్షం కూడా చెల్లాచెదురైపోతోందని అంటున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందంటున్నారు. సొంత డబ్బుతో సేవ కార్యక్రమాలు చేస్తూ, అందరినీ దగ్గర చేసుకుంటున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలను ఎవరూ హర్షించడం లేదని, అప్పటి నుంచి నల్లపురెడ్డితో కలిసి తిరిగేందుకు వైసీపీ నేతలు కూడా వెనక్కి తగ్గుతున్నారని ఇటీవల ప్రచారం జరుగుతోంది. సీనియర్ నేత అయిన నల్లపురెడ్డి సహనం కోల్పోయి ప్రవర్తించడం, ఆ తర్వాత పొరపాటును సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం వల్ల కోవూరులో టీడీపీ మరింత బలపడిన సంకేతాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హవా స్పష్టంగా కనిపిస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీలో అందరినీ కలుపుకుని పోతున్న ప్రశాంతిరెడ్డి.. ప్రతిపక్షంలో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిని ఒంటరిని చేసేలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. కోవూరు నియోజకవర్గం ఒకప్పుడు నల్లపురెడ్డి కుటుంబం కంచుకోట. 1983లో ఈ నియోజకవర్గం నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక అవడంతోపాటు మంత్రిగానూ సేవలు అందించారు. ఆయన తదనంతరం కుమారుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. ఈయన కూడా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1983 నుంచి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో 11 సార్లు ఎన్నికలు జరిగితే 8 సార్లు నల్లపురెడ్డి కుటుంబం గెలిచింది. రెండు సార్లు పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. ఇక గత ఎన్నికల్లో ప్రశాంతిరెడ్డి గెలిచారు. అప్పటినుంచి ప్రత్యేక పంథాలో ఆమె దూసుకుపోతుండటం కోవూరు రాజకీయాన్ని ఆసక్తికరంగా మార్చేస్తోందని అంటున్నారు. వైసీపీకి, నల్లపురెడ్డి కుటుంబానికి ఒకేసారి చెక్ చెప్పేలా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పావులు కదపుతుండగా, ఆమెను ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు ఎలాంటి వ్యూహాన్ని ఎంచుకుంటారనేది చూడాల్సివుందని అంటున్నారు.

# భారత నౌకాదళం మరో కీలక అడుగు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత నౌకాదళం మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతోంది. దేశం మూడో స్వదేశీ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌ను నిర్మించే యోచనలో ఉందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ TPCR 2025 (టెక్నాలజీ పర్స్పెక్టివ్ అండ్ కేపబిలిటీ రోడ్‌మ్యాప్) లో భాగంగా ప్రస్తావించిన ఈ ప్రాజెక్ట్‌ను "ఐఎన్ఎస్ విశాల్"గా పిలవనున్నారు.

**న్యూక్లియర్ శక్తితో నడిచే తొలి భారతీయ క్యారియర్**

ప్రస్తుతం సేవలందిస్తున్న ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతో పోలిస్తే, కొత్తగా ప్రతిపాదించిన ఐఎన్ఎస్ విశాల్ ప్రత్యేకత ఏమిటంటే ఇది న్యూక్లియర్ శక్తితో నడిచే మొదటి భారతీయ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ అవుతుంది. దీని వలన నౌక దీర్ఘకాలం ఇంధన అవసరం లేకుండానే సముద్రంలో సుదీర్ఘ మిషన్‌లను నిర్వహించగలదు.

**అధునాతన EMALS టెక్నాలజీ**

ఐఎన్ఎస్ విశాల్‌లో EMALS (Electromagnetic Aircraft Launch System) వ్యవస్థను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. ఈ ఆధునిక సాంకేతికతతో భారీ యుద్ధవిమానాలు, డ్రోన్లు (UAVs) ను కూడా సులభంగా లాంచ్ చేయవచ్చు. ప్రస్తుతం ఉన్న '»ski-jump విధానంతో పోలిస్తే ఇది వేగం, సామర్థ్య పరంగా విప్లవాత్మక మార్పును తెస్తుంది.

**'ఆత్మనిర్భర్ భారత్' దిశగా మరో ముందడుగు**

ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత చేరువ అవుతోంది. ఈ నౌక నిర్మాణంలో కొచిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ( ఇతర దేశీయ రక్షణ సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఆధునిక నౌకా నిర్మాణ సాంకేతికతలతో భారతదేశం ప్రపంచంలో అత్యాధునిక నౌకా శక్తిగా ఎదగడం లక్ష్యంగా పెట్టుకుంది.

**మహాసముద్ర భద్రతలో వ్యూహాత్మక ప్రాధాన్యం**

భారత మహాసముద్ర ప్రాంతంలో పెరుగుతున్న సవాళ్ల దృష్ట్యా, ఐఎన్ఎస్ విశాల్ నౌకాదళానికి మరింత శక్తిని అందిస్తుంది. ఇది చైనా నౌకాదళం పెరుగుతున్న ప్రభావాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ రూపకల్పన, సాధ్యతా దశలో ఉంది. త్వరలోనే ప్రభుత్వ ఆమోదం, నిధుల కేటాయింపు జరిగే అవకాశముంది. ఒకసారి నిర్మాణం పూర్తయితే, ఐఎన్ఎస్ విశాల్ భారత్ స్వదేశీ సాంకేతికతకు, సముద్ర శక్తి సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

భారత మూడో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కేవలం ఓ యుద్ధనౌక కాదు, అది దేశం యొక్క సముద్రశక్తి వైపు దృఢసంకల్పానికి ప్రతీక. న్యూక్లియర్ శక్తి, ఆధునిక టెక్నాలజీ, స్వదేశీ ఇంజనీరింగ్ కలయికతో ఐఎన్ఎస్ విశాల్ భారత్ నౌకాదళ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాయబోతోంది.

# ఆంధ్రప్రదేశ్ లో క్రికెట్ ఫీవర్ ఏ రేంజ్ లో ఉందంటే... పిక్స్ వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో క్రికెట్ అనేది ఒక రిలీజియన్ అని అంటారు. ఈ దేశంలో క్రికెట్ ఒక క్రీడ మాత్రమే కాదు. అదొక ఎమోషన్, అదొక సెంటిమెంట్, అదొక బలం. ఇక ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ అంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దానికి రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేలు సపోర్ట్ చేస్తూ బిగ్ స్క్రీన్లు అరేంజ్ చేస్తే.. ఇక ఆ సందడి ఏ రేంజ్ లో ఉంటుందో ఇప్పుడు ఏపీలో కనిపిస్తుంది. అవును... భారతదేశంలో క్రికెట్ క్రేజ్ అంతా ఇంతా కాదనే సంగతి తెలిసిందే. ముఖ్యమైన క్రికెట్ మ్యాచ్ ఉంటే వయసుతో సంబంధం లేకుండా చిన్నాపెద్దా అంతా టీవీల ముందు అతుక్కుపోతారు. ఈ క్రమంలో ఇటీవల సెమీ ఫైనల్ లో ఆసిస్ పై రికార్డ్ స్థాయి విక్టరీ నమోదు చేసిన మహిళల క్రికెట్ టీం.. ఫైనల్ పై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ క్రమంలో తాజాగా దక్షిణాఫ్రికాతో ఫైనల్ లో తలపడుతుంది. టాస్ గెలిసిన టీమిండియా బ్యాటింగ్ మొదలుపెట్టింది. దేశమంతా టీవీల ముందు అతుక్కుపోయింది! అయితే ఏపీలో మాత్రం మరింత ఎక్కువ సందడి నెలకొంది. ఇందులో భాగంగా... మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ కోసం అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. టెంట్ లు వేసి, కుర్చీలు ఏర్పాటు చేసి మరీ బిగ్ స్క్రీన్లు అరేంజ్ చేయడంతో ఆ ప్రాంతాల్లో అభిమానుల కేరింతలు మార్మోగుతున్నాయి. ప్రధానంగా పెద్ద ఎత్తున మహిళలు ఈ ఫైనల్ మ్యాచ్ చూడటం కోసం బిగ్ స్క్రీన్ల ముందు కూర్చున్నారు. ఇదే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలోనూ ఏర్పాట్లు చేశారు. దీంతో.. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను అందరితో కలిసి చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. దీంతో... ఇలాంటి కార్యక్రమాలు ప్రజలను కలుపుతూ, క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్న మంచి ముందడుగు అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో భారత్ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏకస్వరంతో ప్రార్థనలు చేస్తున్నారు. సెమీ ఫైనల్ లో ఆసిస్ పై సాధించిన స్థాయిలో సూపర్ విక్టరీ సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. ఇలా భారత్ – సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ను అంతా కలిసి ఒకేచోట కూర్చుని చూసేలా రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి పార్టీ నేతలు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ తరహా నిర్ణయంపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఎవరింట్లో వాళ్లు కూర్చుని చూడటంతో పోలిస్తే ఇది రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తుందని అంటున్నారు.

# ట్రంప్ ప్రకటనతో సంచలనం: తజికిస్తాన్‌లోని కీలక ఎయిర్‌బేస్‌ను కోల్పోయిన భారత్




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆకస్మిక వ్యాఖ్యలు భారతదేశ వ్యూహాత్మక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఆయన "ఆసియా సైనిక స్థావరాలపై" చేసిన ప్రకటన, భారత్ తజికిస్తాన్‌లో కోల్పోయిన 'అయ్నా ఎయిర్‌బేస్' వ్యవహారాన్ని మరోసారి అంతర్జాతీయ దృష్టికి తెచ్చింది. ఇది కేవలం ఒక సైనిక స్థావరం కోల్పోవడం మాత్రమే కాదు.. మధ్య ఆసియాలో భారత్ తన వ్యూహాత్మక ఉనికిని కోల్పోవడంగా విశ్లేషిస్తున్నారు.

**తజికిస్తాన్‌లో భారత్ ఉనికి: ముగింపు కథ**

భారత్ 2002లో తజికిస్తాన్ రాజధాని దుషాంబే సమీపంలోని అయ్నా ఎయిర్‌బేస్‌ను ఆధునీకరించింది. ఈ ఎయిర్‌బేస్ నుంచి భారత్ కీలకమైన గూఢచార, వ్యూహాత్మక కార్యకలాపాలను నిర్వహించేది. ఇది భారత సైన్యానికి ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దులపై నిఘా పెట్టేందుకు, తద్వారా పశ్చిమ సరిహద్దుల్లో భద్రతను పర్యవేక్షించేందుకు అత్యంత కీలకమైన స్థావరం. 2022లో భారత్%–%తజికిస్తాన్ ఒప్పందం గడువు ముగియడంతో, ఈ స్థావరాన్ని స్థానిక ప్రభుత్వానికి తిరిగి అప్పగించవలసి వచ్చింది. భారత్ ప్రభుత్వం దీనిని "సహజ ముగింపు"గా పేర్కొన్నప్పటికీ, అంతర్జాతీయ విశ్లేషకుల అభిప్రాయం భిన్నంగా ఉంది.

రష్యా – చైనా నుండి వచ్చిన బలమైన భౌగోళిక రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే భారత్ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అంతర్జాతీయ వర్గాలు బలంగా నమ్ముతున్నాయి. ఈ ప్రాంతంలో తమ ప్రాబల్యం తగ్గకుండా చూసుకోవాలనేది రష్యా, చైనా వ్యూహం.

**ట్రంప్ వ్యాఖ్యలతో మళ్లీ చర్చ**

డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అమెరికా విదేశీ సైనిక స్థావరాలపై వ్యాఖ్యానిస్తూ, అమెరికా తన వ్యూహాత్మక స్థావరాలను తిరిగి బలోపేతం చేస్తుందని ప్రకటించారు. ఇదే సమయంలో, భారత్ అయ్నా ఎయిర్‌బేస్ నుంచి తప్పుకున్న వార్తలు వెలుగులోకి రావడం యాదృచ్ఛికం కాదు.

విశ్లేషకుల ప్రకారం.. ట్రంప్ ప్రకటన ప్రత్యక్షంగా అయ్నా ఎయిర్‌బేస్‌ను ఉద్దేశించింది కాకపోయినా, ఈ మొత్తం పరిణామం అమెరికా%–%చైనా%–%రష్యా త్రికోణపు వ్యూహపరమైన ఆధిపత్య పోరాటంలో భారత్ మధ్యలో చిక్కుకుపోయినట్లుగా స్పష్టం చేస్తోంది. ఒక ప్రాంతంలో ఒక దేశం స్థావరాన్ని కోల్పోవడం అంటే, అక్కడ మరొక ప్రపంచ శక్తికి స్థానం బలోపేతం అవుతున్నట్లుగా భావించాలి.

**భారత్‌పై వ్యూహాత్మక ప్రభావం**

అయ్నా ఎయిర్‌బేస్‌ను కోల్పోవడం వల్ల భారత్‌కు ఏర్పడే వ్యూహాత్మక లోటు చిన్నది కాదు. తజికిస్తాన్ బేస్ ద్వారా మధ్య ఆసియాలో భారత్ పరోక్షంగా తన ఉనికిని చాటగలిగేది. ఇప్పుడు ఆ అవకాశం శాశ్వతంగా లేకుండా పోయింది, ఇది ప్రాంతీయ శక్తిగా భారత్ ప్రాధాన్యతపై ప్రభావం చూపుతుంది.

**రష్యా – చైనా బలోపేతం**


భారత్ వెనక్కి తగ్గడంతో, ఆ ప్రాంతంలో భద్రతా వ్యవహారాలపై రష్యా , చైనా ప్రభావం మరింత బలోపేతం అవుతుంది. చైనా ఇప్పటికే బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా మధ్య ఆసియాలో ఆర్థికంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో సెంట్రల్ ఏషియన్ దేశాలతో భారత్ దౌత్య, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకోవడం మరింత కష్టమవుతుంది.

**భవిష్యత్తు దిశ**

వ్యూహాత్మక లోటు ఏర్పడినప్పటికీ, భారత్ ఇకపై తన భవిష్యత్తు రక్షణ, విదేశాంగ దిశను మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. భారత్ ఇప్పుడు మధ్య ఆసియా దేశాలతో ఆర్థిక , దౌత్య సంబంధాలు బలోపేతం చేయడంపై దృష్టి సారించే అవకాశం ఉంది. పశ్చిమ ఆసియాలో తన సైనిక, గూఢచార ఉనికిని బలోపేతం చేయడం ద్వారా వ్యూహాత్మక సమతుల్యత సాధించే ప్రయత్నం చేయవచ్చు.

"భారత్ తజికిస్తాన్ ఎయిర్‌బేస్‌ను కోల్పోయింది" అనేది కేవలం ఒక సైనిక స్థావరం కోల్పోవడం కాదు. ఇది భౌగోళిక రాజకీయాల్లో మారిన శక్తి సమతుల్యతకు నిదర్శనం. ట్రంప్ చేసిన ప్రకటన ఈ ఘటనకు కొత్త అంతర్జాతీయ రాజకీయ రంగు పూసింది. ఈ కీలకమైన వ్యూహాత్మక లోటును భారత్ తన భవిష్యత్తు దౌత్య, రక్షణ వ్యూహాలలో ఎలా భర్తీ చేస్తుందో చూడాలి.

# ఆ దుర్ఘటన వెనుక.. ఉచిత బస్సు రద్దీ కూడా?



**హైదరాబాద్ పెన్ పవర్:** కార్తీక ఏకాదశి సందర్భంగా శనివారం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాటకు దారితీసిన కారణాలు విస్తు గొలుపుతున్నాయి. ముఖ్యంగా ఆలయ నిర్వహణలో వైఫల్యమే తొక్కిసలాటకు దారితీసిందని చెబుతున్నప్పటికీ, ఊహించని స్థాయిలో భక్తులు రావడానికి ఉచిత బస్సు కూడా ఓ కారణంగా విశ్లేషిస్తున్నారు. సాధారణంగా ఈ ఆలయానికి రోజుకు రెండు నుంచి మూడు వేల మంది భక్తులు మాత్రమే వస్తారని, కానీ శనివారం ఒకేసారి 25 వేల మంది భక్తులు తరలిరావడానికి ఫ్రీ బస్సు ప్రధాన పాత్ర పోషించిందనే చర్చ జరుగుతోంది.

శనివారం కాశీబుగ్గ ఆలయంలో యథావిధిగా పూజలు జరుగగా, ఉదయం 9 గంటల వరకు పెద్దగా రద్దీ లేదని స్థానికులు చెబుతున్నారు. కానీ అనూహ్యంగా ఉదయం 9 నుంచి 10 గంటల మధ్యలో భక్తుల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలు చుట్టూ గ్రామీణ ప్రాంతాలే ఎక్కువ. దీంతో ఉదయం 7 గంటల తర్వాత బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చిన తర్వాత కాశీబుగ్గ చేరుకోడానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారని, అందరూ 9–10 గంటల మధ్యలో రావడంతో ఒకేసారి రద్దీ పెరిగిపోయిందని స్థానికులు వివరిస్తున్నారు.


శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి కాశీబుగ్గకు మధ్య దాదాపు 80 కిలోమీటర్ల దూరం ఉంటుంది. జాతీయ రహదారికి అనుకుని ఉన్న

ఈ చిన్న పట్టణానికి చుట్టుపక్కల సుమారు 10 మండలాలు ఉన్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని కొన్ని మండలాలకు పలాస కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ నుంచి సుమారు పది మండలాలకు బస్సు సర్వీసులు విరివిగా ఉన్నాయి. దీంతో ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలు గుడులు, గోపురాలకు దర్శనం కోసం రావడం ఎక్కువైందని అంటున్నారు.

శనివారం కూడా కాశీబుగ్గ ఆలయానికి ఇదే మాదిరిగా వేల మంది మహిళా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన వారిలో మెజార్టీ సంఖ్యలో మహిళలే కనిపించారు. అందుకే ప్రాణాలు కోల్పోయిన వారిలో అందరూ మహిళలే ఉన్నారని అంటున్నారు. కొత్తగా కట్టిన ఆలయం కావడం, బస్సు సర్వీసులు అందుబాటులో ఉండటం వల్ల భక్తులు భారీగా తరలివచ్చారని అంటున్నారు. ఆలయంలో అద్భుతమైన శిల్పకలతోపాటు వెంకటేశ్వర స్వామి, శివుడు, దశావతరాలు ఇలా పలు దేవతామూర్తులను ప్రతిష్ఠించడం వల్ల కూడా భక్తులు భారీగా తరలిరావడానికి ఓ కారణంగా చెబుతున్నారు.

# సౌతాఫ్రికాదే టాస్.. వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా ఫస్ట్ బ్యాటింగ్






**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య ఆదివారం (నవంబర్ 2) ఫైనల్ ప్రారంభమైంది. ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ లో ఇండియా, సౌతాఫ్రికా ఎలాంటి మార్పులు చేయలేదు. సెమీస్ లో ఆడిన ప్లేయింగ్ 11 తో ఇరు జట్లు ఫైనల్ ఆడబోతున్నాయి. వర్షం కారణంగా 2:30 నిమిషాలకు పడాల్సిన టాస్ 4:30కు వేశారు. మ్యాచ్ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది. ఓవర్లను కుదించలేదు. 50 ఓవర్ల మ్యాచ్ జరగనుంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని గెలిచేందుకు.. తమ కలను సాకారం చేసుకునేందుకు ఇండియా విమెన్స్ క్రికెట్ టీమ్ సిద్ధమైంది. 2005, 2017, 2020 (టీ20 కప్)లో ఫైనల్ గడపదాకా వచ్చి.. చివరి మెట్టుపై బోల్తా పడ్డారు. ప్రతిసారీ అభిమానుల గుండె నిరాశతో మూగబోయింది. దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీ ఇప్పుడు ఒక్క అడుగు

దూరంలో ఉంది. అత్యంత బలమైన ఆస్ట్రేలియాను సెమీఫైనల్లోనే రఫ్పాడించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సైన్యం.. క్రికెట్ ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న మెగా ఫైనల్‌కు సిద్ధమైంది.

**భారత మహిళలు (ప్లేయింగ్ XI):** షఫాలీ వర్మ, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), అమంజోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా సింగ్ ఠాకూర్

**దక్షిణాఫ్రికా మహిళలు (ప్లేయింగ్ XI):**

లారా వోల్వార్ట్(కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, అన్నేకే బాష్, సునే లూస్, మారిజానే కాప్, సినాలో జాఫ్తా (వికెట్ కీపర్), అన్నరీ డెర్క్‌సెన్, క్లో ట్రయాన్, నాడిన్ డి క్లెర్క్, అయాబొంగా ఖాకా, నాన్‌కులులేకో మ్లాబా

# మూడో టీ20లో భారత్ ఘన విజయం.. ఆసీస్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు!

**187 పరుగుల భారీ లక్ష్యాన్ని 18.3 ఓవర్లలోనే ఛేదించిన భారత్**

**23 బంతుల్లో 49 పరుగులు చేసిన వాషింగ్టన్ సుందర్**


**5 వికెట్ల తేడాతో గెలిచి సత్తా చాటిన టీమిండియా**

**సిరీస్ 1-1తో సమం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయం సాధించింది. ఆసక్తికరంగా సాగిన ఈ పోరులో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 187 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 49 నాటౌట్) చెలరేగగా, జితేష్ శర్మ (13 బంతుల్లో 22 నాటౌట్) అతనికి చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి మెరుపులతో భారత్ మరో 9 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. హెూబర్ట్‌లోని బెల్లెరివ్ ఓవల్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఆరంభంలో వికెట్లు కోల్పోయి తడబడిన ఆసీస్‌ను టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), మార్కస్ స్టోయినిస్ (39 బంతుల్లో 64) ఆదుకున్నారు. వీరిద్దరూ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లతో రాణించగా, వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు మంచి ఆరంభం లభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (25), శుభ్‌మన్ గిల్ (15) వేగంగా ఆడారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29), అక్షర్ పటేల్ (17) తమ వంతు సహకారం అందించారు. కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ ఆరో వికెట్‌కు అజేయంగా 43 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు వికెట్లు తీసినప్పటికీ, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో ఐదు మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య నాలుగో వన్డే నవంబరు 6న గోల్డ్ కోస్ట్ లో జరగనుంది.

# గిల్ క్లాసికల్ బౌండరీ.. సంతోషంతో స్టాండ్స్‌లో సారా చప్పట్లు.. నెక్స్ట్ బాల్‌కే ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్, టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ప్రేమాయణం మరోసారి వార్తల్లో నిలిచింది. ఇప్పటికే వీరిద్దరి ప్రేమ నిజమో..! అబద్దమో! తెలియక అభిమానులు తలలు పట్టుకుంటుంటే తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో గిల్ ఆడుతుంటే సారా పట్టలేని సంతోషంతో చప్పట్లు కొడుతున్న వీడియో వైరల్ అవుతోంది. ఎల్లిస్ వేసిన ఆరో ఓవర్ తొలి బంతికి రెండు పరుగులు రాబట్టిన గిల్ రెండో బంతికి లాంగాఫ్ లో ఒక చూడ చక్కని బౌండరీ బాదాడు. గిల్ ఫోర్ కొట్టడడంతో వంటనే కెమెరా సారా టెండూల్కర్ వైపు చూపించారు. సారా సంతోషంతో చప్పట్లు కొడుతూ కనిపించింది. సారా స్టాండ్స్ లో కూర్చొని మ్యాచ్ కు రావడమే ఆశ్చర్యానికి గురి చేస్తే.. గిల్ బ్యాటింగ్ కోసమే వచ్చిందనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ ఓవర్ లో ఆ తర్వాత బంతికే గిల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔటయ్యాడు. ఎల్లిస్ వేసిన స్లో డెలివరీ యార్కర్ ఆడే క్రమంలో టైమింగ్ మిస్ కావడంతో బంతి ప్యాడ్లకు తగిలింది. ఆసీస్ ఆటగాళ్లు అప్పీల్ చేయడంతో అంపైర్ ఔటిచ్చాడు. ఇండియా రివ్యూ తీసుకున్నా ఫలిత,ఎం లేకుండా పోయింది. శుభమాన్ ప్రస్తుతం జరుగుతున్న ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమవుతున్నాడు. వన్డే సిరీస్ లో ఘోరంగా విఫలం కాగా.. టీ20 ఫార్మాట్ లోనూ బ్యాట్ కు ఇంకా పని చెప్పలేదు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఆదివారం (నవంబర్ 2) హెూబర్ట్ వేదికగా బెల్లెరివ్ ఓవల్ లో జరిగిన హాయ్ స్కోరింగ్ మ్యాచ్ లో టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఆతిథ్య ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది. భారీ ఛేజింగ్ లో వాషింగ్ టన్ సుందర్ (23 బంతుల్లో 49: 3 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుత క్యామియోతో పాటు మిగిలిన టీమిండియా బ్యాటర్లు తలో చేయి వేసి జట్టుకు విజయాన్ని అందించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసి గెలిచింది.

# జాక్ పాట్ కొట్టిన రష్మిక.. ఏకంగా డబుల్!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న, కన్నడ హీరో దీక్షిత్ శెట్టి కాంబినేషన్లో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. నవంబర్ 7వ తేదీన తెలుగు , హిందీ భాషలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. నవంబర్ 14న తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కాబోతున్న నేపథ్యంలో.. సినిమా ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు చిత్ర బృందం. అయితే ఈసారి ఏకంగా కనీ వినీ ఎరుగని రీతిలో ఈ చిత్ర నిర్మాతలు సినిమా గురించి, సినిమాలో హైలెట్ గా నిలిచిన అంశాల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. మరి వారి మాటల్లోనే ఈ సినిమా హైలెట్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.






**ది గర్ల్ ఫ్రెండ్ నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ..**

కోవిడ్ 19 సమయంలో థియేటర్లు క్లోజ్ అయ్యాయి. అయితే ఆ తరువాత థియేటర్స్ అన్ని అందుబాటులోకి వచ్చాయి. అప్పుడే స్క్రిప్ట్ డెవలప్ చేసే పనిలో పడ్డాం. ఈ ప్రాజెక్టు తీసుకున్నప్పటి నుంచి థియేటర్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేసాము. ప్రొడ్యూసర్ గా.. కమర్షియల్ గా మూవీ ఉండాలని కోరుకుంటాం కదా.. మేము రిస్క్ చేసినా పర్వాలేదు. స్టోరీ బాగుండాలి అనే నమ్మాను. మేము అనుకున్న దానికంటే స్టోరీ మమ్మల్ని మెప్పించింది. విద్యాతో కూడా నాకు మంచి స్నేహబంధం ఏర్పడింది. నిర్మాణ వ్యయంలో పూర్తి నిర్ణయం తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడలేదు. లవ్ స్టోరీస్ ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. అయితే ఈ కథ హీరోయిన్ కోణంలోనే ఉంటుంది. అందుకే స్టార్స్ ని ఇందులో హీరోగా తీసుకోలేదు. పర్ఫామెన్స్ ని మెయిన్ గా తీసుకొని దీక్షిత్ తీసుకున్నాము. దీక్షిత్ చాలా మంచి పెర్ఫార్మర్ ఈ ఏజ్ గ్రూప్ వాళ్ళను కూడా నటించేలా ఆకట్టుకున్నాడు. థియేట్రికల్ గా ఈ సినిమా చాలా బాగా వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నాము. అటు దీక్షిత్ ను తీసుకోవడం వల్ల కన్నడ మార్కెట్ కు కూడా ఉపయోగపడుతుందని మేము అనుకోలేదు. ఆయన పాత్రకు ఆయన కరెక్ట్ గా సెట్ అవుతాడనే తీసుకున్నాము. అయితే రష్మిక , దీక్షిత్ కలిసి ఇందులో నటించడం వల్లే మాకు కన్నడలో కూడా అడ్వాంటేజ్ ఏర్పడింది. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ గతంలో చేసిన ప్రాజెక్టులు కాకుండా ఇప్పుడు కథ చూసి మేము ఆయన సినిమాను నిర్మించాము. రష్మిక ఈ సినిమాకు రెమ్యూనరేషన్ తీసుకోలేదు. కాబట్టి ఆ కృతజ్ఞతతోనే ఆమెకు రెట్టింపు పారితోషకం ఇస్తున్నాం. అను ఇమ్మానుయేల్ కూడా చాలా అద్భుతంగా నటించింది. సినిమా రిలీజ్ అంటే అందరిలో భయం ఉంటుంది. కానీ మాకు ఈ సినిమా పైన పూర్తి నమ్మకం ఉంది. కాబట్టి మేము టెన్షన్ లేకుండా ఉన్నాము. రెండు రోజుల ముందే ప్రీమియర్ ప్లాన్ చేస్తున్నాం.. ఎప్పుడు అనేది త్వరలోనే చెబుతాం అంటూ తెలిపారు. అలాగే గీత ఆర్ట్స్ అరవింద్ గారు మాకు మంచి సపోర్ట్ చేశారు అంటూ చెప్పుకొచ్చారు. ఈ సినిమా రిలీజ్ తర్వాత మరో కొత్త ప్రాజెక్టు కూడా అనౌన్స్ చేస్తామని తెలిపారు.

**విద్య కొప్పినీడి మాట్లాడుతూ..**

ఈ సినిమా కథ విన్నప్పుడే మేము స్టోరీకి బాగా కనెక్ట్ అయ్యాను.. రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ కాదు. ప్రతి ఒక్కరు ఈ సినిమా చూశాక మంచి మెసేజ్ తీసుకుంటారు. కమర్షియల్ ఫార్మాట్ స్టోరీ కాకపోయినా రిస్క్ తీసుకోవాలని నేను ధీరజ్ అనుకున్నాము. సెన్సార్ వాళ్ళ దగ్గర నుంచి డైరెక్టర్ కి నేషనల్ అవార్డు దక్కుతుందని ప్రశంసలు కూడా లభించాయి. ఇద్దరం ప్రొడ్యూసర్స్ కాబట్టి ప్రొడక్షన్ కు సంబంధించిన ఏ వర్క్ అయినా షేర్ చేసుకునే చేశాం. ప్రతి డెసిషన్ కలెక్టివ్ గా డిస్కస్ చేసి తీసుకున్నాం. స్టోరీస్ సెలెక్షన్ విషయంలోనూ ఉమ్మడిగానే నిర్ణయాలు తీసుకుంటాం. మా ప్రాజెక్ట్ వెనక అరవింద్ గారి సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. లవ్ స్టోరీస్ చూడటానికి బాగుంటాయి. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా చూసి ఎంజాయ్ చేస్తారు. లవ్ స్టోరీస్ లోనే ఏదైనా కొత్తగా ఉండి స్ట్రాంగ్ ఫీల్ ఉంటే అలాంటి సినిమాలు చేయాలని అనుకుంటాం. వుమెన్ సెంట్రిక్ అని కావాలని సెలెక్ట్ చేసుకున్నది కాదు కథ ఆ తరహాలో ఉంటుంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రియల్ ఇన్సిడెంట్స్ తో ఇన్స్ పైర్ అయి రాసినా, మిగతా అంతా స్క్రిప్ట్ చేసుకున్నదే."ది గర్ల్ ఫ్రెండ్" సినిమా షూటింగ్ ఎక్కువగా ఒక కాలేజ్ లో చేశాం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com